


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 11 జూలై 2026 పేజీలు : 8


# విద్యాసంస్థల బంద్ విజయవంతం




వామపక్ష విద్యార్థి సంఘాల ఆందోళన

పాఠశాలల కుదింపు ఉపసంహరించాలని డిమాండ్

# తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్ కేటాయింపు బీఎంఎస్ కృషి ఫలితమే



## ఎస్ ఐ ఆర్ పకడ్బందీగా

# పూర్తి చేయాలి



ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) ల క్ష్యం పకడ్బందీగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సం ఘం సీనియర్ డిప్యూటీ ఎల క్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పై ఢిల్లీ నుంచి తెలంగాణ రాష్ట్ర సీ ఈ వో సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి ఐటిడిఏ పీఓ మంద మకరందు, సంబంధిత అధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా హాజరయ్యారు.

# ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలే నాణ్యమైన విద్యకు పునాది



ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు శుక్రవారం నిర్వహించిన సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కాలానుగుణంగా తమ బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ముఖ్యంగా భౌతిక శాస్త్ర బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని

# తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్ కేటాయింపు బీఎంఎస్ కృషి ఫలితమే

## ఏబీకేఎంఎస్--బీఎంఎస్

## కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా జేవీఆర్ ఓసీలో గేట్ మీటింగ్, మిఠాయిల పంపిణీ

**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):** తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) ఆధ్వర్యంలో సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించి గని కార్మికులు, అధికారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పిట్ సెక్రటరీ ఉప్పు శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్--బీఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి.వి. కృష్ణారెడ్డి లు మాట్లాడారు. పి. మాధవ నాయక్ మాట్లాడుతూ, గత రెండేళ్లుగా తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. ఇటీవల కూడా యూనియన్ ప్రతినిధులు నేరుగా కలిసి ఈ బొగ్గు గని సింగరేణికి ఎంత అవసరమో వివరించగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వం తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిందని చెప్పారు. ఇది బీఎంఎస్ నిరంతర కృషికి లభించిన విజయమని అన్నారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణిలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులు కలిపి సుమారు 75 వేల కుటుంబాల భవిష్యత్తుకు భరోసా లభించిందని పేర్కొంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి కార్మికుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జియోలాజికల్ ఎక్స్‌ప్లోరేషన్ నివేదిక ప్రకారం తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌లో 277 మిలియన్ టన్నుల జీ--8 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉండగా, అందులో 182 మిలియన్ టన్నుల వరకు తవ్వకాలకు అవకాశం ఉందన్నారు. ఈ గని సింగరేణి భవిష్యత్తుకు, ఉద్యోగ భద్రతకు, సంస్థ విస్తరణకు కీలకమన్నారు.



అలాగే, ఐఎన్‌టీయూసీ నాయకులు ఈ గని కేటాయింపును తమ ఘనతగా చెప్పుకోవడం సరికాదని విమర్శించారు. నిజంగా సింగరేణి అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఎంఎస్ సాధించిన విజయాన్ని ఇతరులు తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం సమంజసం కాదన్నారు. జి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో సింగరేణిని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించే నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతో సింగరేణి విస్తరణ, కొత్త బొగ్గు గనుల అభివృద్ధికి అవసరమైన అనుమతులు లభిస్తున్నాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం నిరంతరం పోరాడుతున్న కార్మిక సంఘం బీఎంఎస్ మాత్రమేనని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని బొగ్గు గనులు, ఉపాధి అవకాశాల కోసం కార్మికులందరూ బీఎంఎస్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ విత్తనాల నాగ ప్రసాద్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఐత రవి, జె. క్రాంతి, ఎస్. శ్రీనివాస్, ఎం.వి. చారి, హెడ్ ఓవర్‌మెన్‌లు బి. సురేష్, ఎం. సురేష్, బల్లి శ్రీనివాస్, అలీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి మండలంలో బ్లాక్ స్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు**

**చేపట్టాలని అధికారులకు ఆదేశం**

**గ్రిల్స్, స్పీడ్ బ్రేకర్లు, సోలార్ దీపాల ఏర్పాటుకు సూచన**

**ఆసిఫాబాద్ జూలై 10 ప్రజా జ్యోతి** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె వాంకిడి మండల పరిధిలోని బాంబారా, వాంకిడి, కమాన ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న ప్రమాద ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా స్పష్టమైన హెచ్చరిక బోర్డులు, వేగ పరిమితి సూచనలు, ప్రతిబింబపు గుర్తులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సోలార్ దీపాలు ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాల్లో రోడ్డు బంపులు వేయాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే చోట్ల రోడ్డు మళ్లింపు చర్యలు చేపట్టాలని, ప్రమాద ప్రాంతాల్లో గ్రిల్స్ ఏర్పాటు చేసి రోడ్లను విస్తరించాలని తెలిపారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు మరిన్ని స్పీడ్ బ్రేకర్లు అవసరమని, రాత్రిపూట ప్రయాణం సులభం కోసం సోలార్ స్టడ్స్, మెరుస్తున్న దీపాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ భద్రత చర్యలన్నీ రోడ్డు భద్రత పెంచి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని



పేర్కొన్నారు. రోడ్డు మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచడం కూడా అవసరమన్నారు. పోలీస్ శాఖ, సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల ప్రాజెక్టు సంచాలకులు అజయ్, ఆసిఫాబాద్ ఉప పోలీస్ సంచాలకులు అశోక్, వాంకిడి వృత్త పోలీస్ అధికారి వేణుగోపాల్, పరిశీలకులు రవీందర్, వాంకిడి ఉప పరిశీలకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం

**జూలై 11 నుంచి 18 వరకు జిల్లావ్యాప్తంగా**

**కుటుంబ సంక్షేమ వారోత్సవాలు**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**







**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 11 నుంచి 18వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న కుటుంబ సంక్షేమ, కుటుంబ నియంత్రణ అవగాహన కార్యక్రమాల పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, మంచిర్యాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల పరిధిలో వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రజల్లో కుటుంబ నియంత్రణ పద్ధతులు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మహిళల కోసం అందుబాటులో ఉన్న తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన నోటి గర్భనిరోధక మాత్రలు, అంతర ఇంజెక్షన్, మాల--ఎన్, ఛాయా, ఈజీ పిల్, ఐయూసీడీ (కాపర్--టీ) వంటి సేవలపై ప్రజలకు వివరించాలని, అలాగే పురుషులకు నిరోధ్ (కండోమ్) వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ వివరాలను అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులైన పురుషులకు వ్యాసెక్టమీ, మహిళలకు ట్యూబెక్టమీపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించడం ద్వారా దంపతులు ఆనందకర దాంపత్య జీవితాన్ని గడపడంతో పాటు తమ పిల్లలను బాధ్యతగల భావి పౌరులుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. "చిన్న కుటుంబం -- చింతలేని కుటుంబం", "పిల్లలకు సరైన అంతరం ఆరోగ్యకరమైన కుటుంబం" అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. జిల్లాలో కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రచార సామగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి అవగాహన కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అశోక్, డాక్టర్ తబియా, ఎంసీహెచ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, డీపీహెచ్ఎన్ ఆర్.ఎస్. పద్మ, సీహెచ్‌వోలు కాకిరాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాందేవ్, ప్రవళికతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ గంగపుత్రుల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదు

### గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నేన్నెల నరసయ్య, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్

### ఘనం గా జాతీయ మత్స్యకారుల దినోత్సవం నిర్వహించిన గంగపుత్రులు

### కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ.



**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):**దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ గంగపుత్రుల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నేన్నెల నరసయ్య, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ లు ఆవేదన వ్యక్తం చేశారు .జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ గంగపుత్రులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నేన్నెల నరసయ్య, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ గంగపుత్రుల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో గంగపుత్రులు ఇప్పటికీ అత్యంత వెనుకబడిన వర్గంగా కొనసాగుతున్నారని అన్నారు. దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా గంగపుత్రుల అభ్యున్నతికి తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులుగా నగదు బదిలీ విధానాన్ని అమలు చేయాలని, గత 12 సంవత్సరాలుగా మరణించిన 986 మంది మత్స్యకారుల కుటుంబాలకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన ప్రతి మత్స్యకారుడికి 90 శాతం సబ్సిడీతో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు అందించాలని, మత్స్యకార సహకార సంఘాల సభ్యులందరికీ రూ.20 లక్షల జీవిత బీమా, ఎక్స్‌గ్రేషియా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువ అధ్యక్షుడు మంచెర్ల సదానందం, శాఖపురం భీమ్సేన్, గగ్గూరి రాజన్న, మనోహర్, రాజన్నతో పాటు గంగపుత్ర సంఘం నాయకులు, సభ్యులు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 39వ డివిజన్‌లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్



**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 39వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ పిలుపునిచ్చారు. జూన్ 24 నుంచి జూలై 24 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి గడువు సమీపిస్తున్నందున మిగిలిన 13 రోజులు అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. డివిజన్‌లోని బీఎల్‌వోలు బీఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు సమన్వయంతో పని చేసి ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి అర్హుడైన ఓటరికి అవగాహన కల్పిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించి, ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడూ తన ఓటును నమోదు చేసుకునేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పూదరి సునీత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు సమిష్టిగా కృషి చేసి 39వ డివిజన్‌ను ఆదర్శంగా నిలపాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు.

# సింగరేణి సంస్థ పరిరక్షణ, విస్తరణ, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ యూనియన్, కాంగ్రెస్ ప్రభుత్వం సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నాయి

### ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్

### సింగరేణి అభివృద్ధి, నూతన గనుల కేటాయింపు

### కార్మిక సమస్యల పరిష్కారంపై యాజమాన్యంతో ఐఎన్‌టీయూసీ ఉన్నతస్థాయి చర్చలు



**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):**సింగరేణి సంస్థ పరిరక్షణ, విస్తరణ, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ యూనియన్, కాంగ్రెస్ ప్రభుత్వం సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నాయని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు . సింగరేణి సంస్థ భవిష్యత్ అభివృద్ధి, నూతన బొగ్గు గనుల కేటాయింపు, కార్మిక సంక్షేమం, అధికారుల పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకత్వం శుక్రవారం సింగరేణి యాజమాన్యంతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, ఐఏఎస్, డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్), డైరెక్టర్ (ఫైనాన్స్) గౌతమ్ పొట్రూ, ఐఏఎస్‌లను వారి కార్యాలయంలో కలిసి పలు అంశాలపై వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సింగరేణికి కేంద్ర బొగ్గు గనుల శాఖ నుంచి మరిన్ని బొగ్గు బ్లాక్‌లు కేటాయించే దిశగా యాజమాన్యం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. అలాగే అధికారులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌పీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, కార్మికుల అపరిష్కృత సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అవసరాలను వివరించారు. తెలంగాణలో ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు సింగరేణికి మరిన్ని బొగ్గు గనులు కేటాయించాలని కోరారు. అలాగే గతంలో ఐఎన్‌టీయూసీ యూనియన్ చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని తాడిచెర్ల--2 బ్లాక్ బొగ్గు గనిని సింగరేణికి కేటాయించినందు కు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ పరిరక్షణ, విస్తరణ, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ యూనియన్, కాంగ్రెస్ ప్రభుత్వం సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. తాడిచెర్ల--2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పేర్కొంటూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా సింగరేణి యాజమాన్యం కొత్త గనుల సాధనపై మరింత దృష్టి సారించి సంస్థ విస్తరణకు కార్యాచరణ రూపొందించాలని, తద్వారా తెలంగాణ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు . సింగరేణి అభివృద్ధి, కార్మిక సంక్షేమానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఈ సందర్భంగా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, ఎస్సీసీఎంఎల్‌యూ (ఐఎన్‌టీయూసీ) కేంద్ర ఉపాధ్యక్షులు సి. త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావుతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు

**5 గనులకు అత్యుత్తమ 5-స్టార్ రేటింగ్.. మరో 17 గనులకు 4-స్టార్ రేటింగ్**
**382 గనుల్లో 50కు మాత్రమే 5-స్టార్.. అందులో సింగరేణి నుంచి ఐదు గనులు**
**చరిత్రలో తొలిసారిగా అత్యధికంగా ఐదు గనులకు 5-స్టార్ రేటింగ్**
**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు**

**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తాను చాటుకుంది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే 2024–25 సంవత్సరానికి సంబంధించిన అత్యుత్తమ గనుల ఎంపికలో సింగరేణికి చెందిన ఐదు గనులు ప్రతిష్ఠాత్మకమైన ఫైవ్-స్టార్ రేటింగ్ సాధించి జాతీయ స్థాయి ఉత్తమ గనులుగా గుర్తింపు పొందాయి. గత ఏడాది నాలుగు గనులు ఈ గుర్తింపు పొందగా, ఈసారి సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఐదు గనులు ఫైవ్-స్టార్ రేటింగ్ సాధించడం విశేషంగా నిలిచింది. కేంద్ర బొగ్గు శాఖ విడుదల చేసిన జాబితా ప్రకారం శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆర్.కె. న్యూటెక్, ఆర్.కె.-6, సత్తుపల్లి ఏరియాకు చెందిన జె.వి.ఆర్. ఓసీ-2, బెల్లంపల్లి ఏరియాకు చెందిన ఖైరిగూడ ఓపెన్‌కాస్ట్ గని, రామగుండం-3 ఏరియాకు చెందిన ఆర్.జి. ఓసీ-1 గనులు అత్యుత్తమ ఫైవ్-స్టార్ రేటింగ్ సాధించాయి. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన మొత్తం 382 బొగ్గు గనులు ఈ రేటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా, కేవలం 50 గనులు మాత్రమే ఫైవ్-స్టార్ రేటింగ్ సాధించాయి. వాటిలో ఐదు గనులు సింగరేణికి చెందినవే కావడం సంస్థ పనితీరుకు నిదర్శనంగా నిలిచింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులకు ఈ రేటింగ్ ప్రక్రియ నిర్వహిస్తుంది. గనుల నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలను ప్రోత్సహించడం, భద్రత, సంక్షేమం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం కల్పించడం ఈ రేటింగ్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ రేటింగ్‌లో భాగంగా గనులను ఏడు ప్రధాన విభాగాల్లోని 50 అంశాలపై సమగ్రంగా పరిశీలిస్తారు. గనుల నిర్వహణ విధానం, బొగ్గు తవ్వకాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఉత్పాదకత, ఆర్థిక నిర్వహణ, కార్మిక సంక్షేమం, కార్మికుల భద్రత, ప్రమాద నివారణ చర్యలు, పర్యావరణ పరిరక్షణ, గని ప్రభావిత గ్రామాల అభివృద్ధి, సామాజిక బాధ్యత కార్యక్రమాల అమలు వంటి అంశాలను నిపుణుల బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. మొదట గనుల యాజమాన్యాలు స్వీయ మూల్యాంకనం నిర్వహించి దరఖాస్తు చేసుకుంటాయి. అనంతరం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్‌కు చెందిన నిపుణుల బృందం ఆయా గనులను ప్రత్యక్షంగా సందర్శించి, సమర్పించిన వివరాలను ధృవీకరిస్తుంది. పరిశీలన అనంతరం 90 శాతానికి పైగా మార్కులు సాధించిన గనులకు మాత్రమే ఫైవ్-స్టార్ రేటింగ్ ప్రదానం చేస్తారు. ఈ ప్రక్రియలో సింగరేణి గనులు భద్రత, రక్షణ, కార్మిక సంక్షేమం, పర్యావరణహిత చర్యలు, సాంకేతికత వినియోగం, గని ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి వంటి అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో ఐదు గనులు ఫైవ్-స్టార్ రేటింగ్‌కు ఎంపికయ్యాయి. ఇదే సమయంలో 80 నుంచి 90 శాతం మార్కులు సాధించిన గనులను ఫోర్-స్టార్ రేటింగ్ గనులుగా గుర్తిస్తారు. ఈ విభాగంలో సింగరేణికి చెందిన 17 గనులు ఎంపికయ్యాయి. కొద్ది మార్కుల తేడాతో ఈ గనులు ఫైవ్-స్టార్ రేటింగ్‌ను కోల్పోయినప్పటికీ, అత్యుత్తమ గనుల సరసన నిలిచే స్థాయిలో పనితీరు కనబర్చినట్లు అధికారులు తెలిపారు. సింగరేణి గనులు జాతీయ స్థాయిలో ఈ అరుదైన గుర్తింపు పొందడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ పనితీరుతో ఫైవ్-స్టార్ రేటింగ్ సాధించిన గనుల అధికారులు, కార్మికులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. క్రమశిక్షణ, రక్షణ, భద్రత, కార్మిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్ర అవసరాలకు తగిన బొగ్గును ప్రమాదరహితంగా అందిస్తున్న సింగరేణి యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, ఈ ఐదు గనులను ఆదర్శంగా తీసుకొని సింగరేణిలోని మిగిలిన గనులు కూడా మరింత మెరుగైన పనితీరు కనబర్చి రానున్న సంవత్సరాల్లో ఫైవ్-స్టార్ రేటింగ్ సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో వరుసగా అత్యుత్తమ గుర్తింపులు సాధిస్తూ, భద్రత, పర్యావరణ పరిరక్షణ, కార్మిక సంక్షేమం, ఆధునిక సాంకేతికత వినియోగంలో సింగరేణి దేశంలోని ప్రముఖ బొగ్గు సంస్థగా తన ప్రత్యేకతను మరోసారి చాటుకుందని సంస్థ అధికారులు తెలిపారు .

## రైతుల సమస్యలను పరిష్కరించాలి

**భారతీయ కిసాన్ సంఘ్**
**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన నేతలు**
**అన్ని పంటలకూ బీమా, మద్దతు ధర కల్పించాలని డిమాండ్**



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 10 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యల ను వెంటనే పరిష్కరించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. సంఘం ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి రైతుల ప్రధాన డిమాండ్ల తో కూడిన లేఖను అందజేశారు. ఈ సందర్భంగా వారు లేఖలో రైతులు పండించే అన్ని రకాల పంటలకూ వాతావరణ ఆధా రిత పంట బీమా కల్పించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్లపంట నష్టం జరిగే అవకాశం ఉన్నం దున, ప్రతి పంట కూతప్పని సరిగా బీమా వర్తింప జేసి రై తులను ఆదుకోవాలని కోరారు. పంట ఉత్పత్తుల క్రయ వి క్రయాల్లో ఉన్న లోపాలను సవరించి, లాభసాటిగా మద్దతు ధరలను నిర్ణయించాలని, అన్ని పంటలకూ కొనుగోలు కేం ద్రాలను ఏర్పాటు చేయాలని, కొనుగోలు చేసిన 48 గంటల్లో పు రైతులకు నగదు చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. సొసైటీలలో డీఏపీ, ఎరువులను అందుబాటులో ఉంచాలని, జిల్లాలో ఎరువుల కొరత లేకుండా నిరంతరం సరఫరా చేయాలని రైతులకు అవసరమైన ఎరువులను మాత్రమే అందించాలని, మార్కెట్ లో కొన్ని సంస్థలు బలవంతంగా అంట గడుతున్న అనవ స రపు ఎరువుల అమ్మకాలను అరికట్టాలని కోరారు. ఈ కా ర్యక్ర మంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ప్రతినిధులు కే కృష్ణారెడ్డి, పారసాని భూమా రెడ్డి, చిలుకూరి వెంకటరెడ్డి, ముత్యాల హను మంత్ రెడ్డి, వాంకిడి నారాయణరెడ్డి, సిద శరథరావు, పి భగవాన్ రెడ్డి, దోకురు భోజన్న, జి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ వి. రాములు**
**సీఎంఆర్ బియ్యం సరఫరాలో జాప్యానికి తావులేకుండా చర్యలు**

**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నస్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జీపీఓలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై వివరాలు తెలుసుకున్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయడంతో పాటు సమాచార సేకరణ, నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత ఖచ్చితత్వంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని వాసవి రైస్ మిల్లు, లక్ష్మీ గణపతి రైస్ మిల్లు, అంబికా సాయి రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లింగ్ కార్యకలాపాలను వెంటనే ప్రారంభించి కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్)ను ప్రభుత్వానికి సకాలంలో అందజేయాలని మిల్లుల నిర్వాహకులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ సరఫరా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇకపై ఎలాంటి జాప్యానికి తావు లేకుండా మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తదుపరి మంచిర్యాల మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన వి. రాములు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, జీపీఓలు, బీఎల్‌వోలు, ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కార్యకలాపాలను సకాలంలో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో సేకరిస్తున్న సమాచారాన్ని స్పష్టంగా



నమోదు చేయడంతో పాటు డేటా సేకరణలో పారదర్శకత, నాణ్యతను పాటించాలని సూచించారు. ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎలాంటి జాప్యం లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోడు సాగు చేస్తున్న ఆదివాసీలు,పేదల భూముల్లో అటవీ శాఖ కందకాలు తవ్వడం, భూములను స్వాధీనం చేసుకునే చర్యలను వెంటనే నిలిపివేయాలి

ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పోరాటాలు చేపడతాం

మంచిర్యాల జిల్లా సీపీఐ(ఎం) కమిటీ నాయకులు




**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):**జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి, ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ జిల్లా కమిటీ నిర్ణయించింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పోడు సాగు చేస్తున్న ఆదివాసీలు, పేదల భూముల్లో అటవీ శాఖ కందకాలు తవ్వడం, భూములను స్వాధీనం చేసుకునే చర్యలను వెంటనే నిలిపివేయాలని, వ్యవసాయానికి ఎలాంటి ఆటంకాలు కల్పించరాదని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. రైతులకు యూరియా, డీఏపీ ఎరువులు, రైతుబంధు నిధులు, బ్యాంకు రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు, పుస్తకాల పేరుతో చేస్తున్న దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని కోరారు. సీజనల్ వ్యాధుల నివారణకు జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, నగరాలు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల మందు పిచికారీ చేయడం, దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బందిని నియమించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాల జీవోలను వెంటనే విడుదల చేసి వేతనాలు పెంచాలని కోరారు. అలాగే షాపింగ్ మాల్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూర్చునేందుకు కుర్చీ సౌకర్యం కల్పించాలన్నారు . ఈ సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి, ఆందోళనలు, పోరాట కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ సంకె రవి, జిల్లా నాయకులు దూలం శ్రీనివాస్, దాసరి రాజేశ్వరి, గట్టు మహేందర్, బోండ్ల సరిత, బోయిరే రమాదేవి, రాతిపెల్లి నగేష్, యుగేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలే నాణ్యమైన విద్యకు పునాది



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):**ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు శుక్రవారం నిర్వహించిన సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కాలానుగుణంగా తమ బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ముఖ్యంగా భౌతిక శాస్త్ర బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని వృత్తి నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, సమగ్ర విద్య అభ్యసన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఆధునిక బోధనా విధానాలను అలవర్చుకోవాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు చెప్పే విషయాల కంటే విద్యార్థులు చూసి నేర్చుకునే అంశాలు ఎక్కువ ప్రభావం చూపుతాయని పేర్కొన్న కలెక్టర్, ప్రతి విద్యార్థికి డిజిటల్ లిటరసీపై అవగాహన కల్పించడంతో పాటు ప్రయోగాలు, కృత్యాధార బోధన ద్వారా అభ్యసనాన్ని ఆసక్తికరంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని అవసరమైన మేర ఉపాధ్యాయులను కూడా నియమించిందని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తరగతి గదులు, తాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని తెలిపారు . విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించిన కలెక్టర్, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు కృషి చేయాలన్నారు. విద్యాశాఖ జిల్లా, మండల అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తారని, వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో రేపు పవర్ కట్

రాంనగర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత




**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):**మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ, మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ రాజేష్ తెలిపారు. మరమ్మతు పనులు సజావుగా నిర్వహించేందుకు నిర్ణీత సమయంలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఆయన అన్నారు. విద్యుత్ అంతరాయం ఉండే ప్రాంతాల్లో ఐబీ, వైశ్య భవన్ పరిసరాలు, ఎల్ఐసీ కాలనీ, రాంనగర్, శ్రీనివాస టాకీస్ రోడ్, పాత మంచిర్యాల, శ్రీలక్ష్మి నగర్, పద్మశాలి కాలనీ, పవర్ సిటీ, సన్ సిటీ, కాలేజీ రోడ్, గర్ల్స్ ప్రాంతం, ఎన్టీఆర్ నగర్, ఎడ్లవాడ, రెడ్డి కాలనీ, సంజీవయ్య కాలనీ, గోసేవ మండల్, రంగంపేట తదితర ప్రాంతాలు ఉన్నాయి. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను యథావిధిగా పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేత కారణంగా వినియోగదారులు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# మండల కార్యాలయాల నిర్మాణానికి స్థల పరిశీలన



**సోనాల, జూలై 10 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల ప్రజలకు పాలనా సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నూతన మండల కార్యాలయాల (రెవెన్యూ, మండల పరిషత్) భవన నిర్మాణాలకు స్థల పరిశీలన ప్రక్రియ వేగవంతమైంది. సోనాల మండల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రెవెన్యూ మరియు మండల పరిషత్ అధికారులు సంయుక్తంగా మండల కేంద్రంలోని శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాల భవనాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాల వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపేలా ఒకే చోట సమీకృత (కంబైన్డ్) కార్యాలయాల సముదాయాన్ని నిర్మించాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో రత్నాకర్ రావు, మరియు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కన్వీనర్ గాజుల పోతన్న, బిజెపి మండల అధ్యక్షుడు బోరే రవీందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామాయి సదానందం పాల్గొన్నారు.

## ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉద్యోగుల ధర్నా



**ఖానాపూర్ జూలై 10 (ప్రజా జ్యోతి)**తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ ) పిలుపుమేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు శుక్రవారం యూనియన్ రాష్ట్ర ఉప కార్యదర్శి కే శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి, అధికారిక నోటీసు ఇచ్చినప్పటికీ, టీవీవీపీ ఉద్యోగుల ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం ఇప్పటికీ పరిష్కరించ లేదని రెగ్యులర్ కమిషనర్ నియామకం, పదోన్నతులు, రెగ్యులరైజేషన్, పెండింగ్ బిల్లుల విడుదల, బదిలీ సమస్యల పరిష్కారం ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 10న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని టీవీవీపీ ఆసుపత్రుల ఎదుట రాష్ట్రవ్యాప్త నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ ) రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కమిటీ ఉప కార్యదర్శి శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ఖానాపూర్ లో ధర్నా కార్యక్రమం జరిగింది

## మీ ప్రమాణం యాప్‌తో పారదర్శక పాలనకు శ్రీకారం

**ఒకే వేదికపై పలు సేవలు లభ్యం**

**కలెక్టరేట్ సమీక్ష సమావేశంలో**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడి**



**ఖానాపూర్ జూలై 10 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు 'మీ ప్రమాణం' యాప్ తో పాటు ప్రభుత్వ ఉద్యోగుల హాజరు, పనితీరును పర్యవేక్షించే సమగ్ర డ్యాష్‌బోర్డ్ వ్యవస్థను అమల్లోకి తీసుకువస్తున్నట్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ ఎస్ డి కమిషనర్ రవికిరణ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, మీ-సేవ, వైద్య, విద్య తదితర శాఖల 70--80 శాతం సేవలను ఈ యాప్‌తో అనుసంధానం చేసి ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.ప్రస్తుతం వివిధ శాఖలు వేర్వేరు యాప్‌ల ద్వారా ఉద్యోగుల హాజరును నమోదు చేస్తున్నందున, అన్ని శాఖల హాజరు వివరాలను ఒకే డ్యాష్‌బోర్డ్‌లో సమీకరించి ఉద్యోగుల హాజరు, విధుల నిర్వహణ, పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఆగస్టు 15 నాటికి ఈ వ్యవస్థను పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకువచ్చి, ప్రభుత్వ ఉద్యోగుల హాజరు, పనితీరు పర్యవేక్షణలో నిర్మల్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఈడీఎం నదీమ్, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఉర్స్ ఉత్సవాలను ఉల్లాసంగా జరుపుకోవాలి తాండూర్ ఎస్ఐ ప్రసాద్ రావ్

**సీసీ కెమెరాల పర్యవేక్షణ తో పాటు డ్రోన్ కెమెరాలో ఈ ప్రాంతమంతా వీక్షించడం జరుగుతుంది**



**తాండూరు జూలై 10** ప్రజాజ్యోతిరామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ భాస్కర్ బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య పర్యవేక్షణలో ఉర్స్ ఉత్సవాల సందర్భంగా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుంది శుక్ర శని ఈ రెండు రోజుల్లో మేజర్ తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దర్గా వద్ద నిర్వహిస్తున్న ఉర్స్ ఉత్సవాలను పురస్కరించుకొని జాతరకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లించి సూచనలు ఇవ్వడం జరుగుతుంది.శనివారపు అంగడి బజారు నుండి రేచిని అచలాపూర్ వెళ్లే ప్రయాణికులు అశోక్ నగర్-రచ్చబండ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.అదేవిధంగా తాండూర్ ,రేచిని, అచలాపూర్ నుండి ఐ.బి వైపుకు వెళ్లే ప్రయాణికులు గ్రంథాలయం -రచ్చబండ మీదుగా రేచిని రైల్వే అండర్ బ్రిడ్జి వైపు నుండి వెళ్లాలని తెలియజేస్తున్నాము. జాతరకు వచ్చే వాహనాలకు తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రదేశం నందు పార్కింగ్ స్థలాన్ని అదేవిధంగా పాత సరస్వతి శిశు మందిర్ ప్రాంగణం ఆవరణలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ రెండు రోజుల పాటు అత్యవసర వాహనాలను మినహాయించి ఇతర వాహనాలను లోనికి అనుమతించ బడవని తెలియజేస్తున్నాము .కావున ప్రతి ఒక్కరూ ఈ రెండు రోజులపాటు పోలీసు శాఖ వారి నియమ నిబంధనలు పాటించాలని కోరుకుంటున్నాము. అదేవిధంగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తమ సిబ్బంది అక్కడే అందుబాటులో ఉండడం జరుగుతుంది .సీసీ కెమెరాల పర్యవేక్షణ తో పాటు డ్రోన్ కెమెరాలో ఈ ప్రాంతమంతా వీక్షించడం జరుగుతుంది .జాతరకు వచ్చే భక్తులు విలువైన ఆభరణాలతోపాటు నగదుపట్ల జాగ్రత్త గా వ్యవహరించాలి. ప్రతి ఒక్కరు పోలీసు శాఖ వారి సూచనలు పాటించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు శాఖ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇట్లు ;ప్రసాద్ రావు ,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, తాండూర్.8712656575.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**వామపక్ష విద్యార్థి సంఘాల ఆందోళన**

**పాఠశాలల కుదింపు ఉపసంహరించాలని డిమాండ్**




**ఆసిఫాబాద్ జులై 10 ప్రజా జ్యోతి** వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో విజయవంతమైందని సంఘాల నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగానికి సంబంధించిన అనేక సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. వాటి పరిష్కారంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలోని 24 వేల పాఠశాలలను కేవలం 4 వేలకు మాత్రమే పరిమితం చేసే ప్రతిపాదన వల్ల పేద, గిరిజన విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే పాఠశాలల కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసి, వాటిలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 10 వేలకు పైగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేయడాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ఇన్‌చార్జ్ ఐ. ఇటాన్కర్ తిరుపతి, భారత యువజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కోదురుపాక మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు వర్క్యాల్ రాకేష్, పుప్పిరి వెంకటేష్, ప్రజాస్వామిక యువజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్కు అంతరాయం

**నాలుగు మండలాల్లోని పలు గ్రామాల్లో 8 నుంచి 2 వరకు**

**నిలిపివేత ప్రతి నెల రెండో శనివారం మరమ్మత్తులు**

**ఖానాపూర్ జూలై 10 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ 33/11 కెవి ఎస్ ఎస్ చెందిన ప్రతినెల రెండవ శనివారం మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ రాంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు రెండవ శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు 2వరకు ఖానాపూర్, కడం మండలాలలోని 33/11కేవీ ఎస్ ఎస్ ఖానాపూర్, సుర్జాపూర్, కడం, లింగాపూర్, బెల్లాల్, సబ్‌స్టేషన్ లనెలవారి మరమ్మత్తుల కొరకు ట్రాన్స్ఫార్మర్లు, లైన్లో ఉన్న మరమ్మతులను సరి చేయుట కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వివరించారు,ఈ సబ్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలన్నిటికీ విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు రైతులు ఈ విషయాన్ని గమనించి మా విద్యుత్ సంస్థకు సహకరించాలని ప్రకటనలో కోరుతున్నారు రైతులకు ముఖ్య గమనిక త్రీఫేస్ కరెంటు అంతరాయమున (పోయిన కరెంటు 4 గంటలు) రాత్రి సమయంలో ఇవ్వబ పడుతుందని విద్యుత్ అధికారి తెలిపారు

# శ్రీరామ్ నగర్ లో ఘనంగా మహాలక్ష్మి పండగ

**పద్మశాలి సంఘం పట్టువస్త్రాల బహూకరణ**

**పోతరాజుల విన్యాసం గొల్లెన ఊరేగింపులో గంగ పుత్రులు**



**ఖానాపూర్ జూలై 10( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్లో గల మహాలక్ష్మి అమ్మవారి పండుగ శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మేళతాళాలతో డప్పు చప్పులతో దరువులతో పోతరాజుల విన్యాసాలు గంగపుత్రుల గోల్లెన ఊరేగింపు కార్యక్రమం ఆకట్టుకుంది వందలాది మంది మహిళలు చల్ల చల్ల ముంతలతో గంగ నీళ్ళు తెచ్చి ఆలయం చెట్టు తిరిగి అమ్మవారిని అభిషేకించారు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు గ్రామ అభివృద్ధి కమిటీ విడిసి ఆధ్వర్యంలోని అన్ని కుల సంఘాలు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా పట్టణంలోని ఇంద్రానగర్ విద్యానగర్ శ్రీరామ్నగర్ సాయి నగర్ లకు చెందిన గంగ పుత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చారు ప్రతి ఏటా నిర్వహించే పొలిమేర దేవతలైన మహాలక్ష్మి పోచమ్మ ఎల్లమ్మ నల్ల పోచమ్మ ఐదు చేతుల పోచమ్మ బద్ది పోచమ్మ సారగమ్మ ఇలా ప్రతి గ్రామాల్లో గల పొలిమేర దేవతలను ఆషాడమాస ప్రారంభంలో కొలుచుకోవడం ఆనవాయితీ దీంతో గ్రామాల్లో సుభిక్షంగా వర్షాలు పడి అధిక పంటలు పండుతాయి అన్న విశ్వాసంతో ప్రజలు పొలిమేర దేవతలకు మొక్కులు తీసుకొని చలి బోనాలు చెల్లించి అమ్మవారి కృపకు పాత్రులు అవుతారు

## నిజామాబాద్ జిల్లాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో 78వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు మరియు పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది



**మామడ జూలై 11 ( ప్రజా జ్యోతి)** ఘనంగా ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవం పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీలో మొక్కలు నాటిన విద్యార్థులు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 78వ జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని (ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం) పురస్కరించుకొని హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ ముఖ్య నాయకులు కైరి శశిధర్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినులు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో పలు రకాల నీడను, పూల ను ఇచ్చే మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిందర్ మాట్లాడుతూ..1949 జూలై 9న కేవలం కొద్దిమందితో ప్రారంభమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించి 78వ వసంతంలోకి అడుగుపెట్టడం గర్వకారణమ న్నారు. నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై పోరాడ టమే కాకుండా, దేశ పునర్నిర్మాణంలో యువతను భాగస్వామ్యం చేస్తూ జాతీయ భావాలను పెంపొందిస్తోందని కొనియాడారు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాల ని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కేవలం నిరసనలు, ధర్నాలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో ఏబీవీపీ ఎల్లప్పుడూ ముందుం టుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంగంలో మంత్రి శివప్రసాద్, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గాదాస్, సాయికుమార్, రాజేష్,వీరేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు

## కుమారి, తర్నం గ్రామ పంచాయతీలను తనిఖీ చేసిన ఎంపీడీవో, డీఎల్పీఓ



**నేరడిగొండ, జూలై 10 (ప్రజాజ్యోతి):**మండలంలోని కుమారి, తర్నం గ్రామ పంచాయతీ కార్యాలయాలను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జీవన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి (డీఎల్పీఓ) ఫణీందర్ రావు సంయుక్తంగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ రికార్డులను నిశితంగా పరిశీలించి, కార్యాలయాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికుల పనితీరుపై ఆరా..అనంతరం మల్టీ పర్పస్ వర్కర్ల (పారిశుధ్య కార్మికులు) పనితీరుపై అధికారులు ఆరా తీశారు. కార్మికులు ప్రతిరోజు విధులకు సక్రమంగా హాజరవుతున్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవోఈ సందర్భంగా ఎంపీడీవో జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామ పంచాయతీల పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు.గ్రామంలోని ఏ ఒక్క వీధిలోనూ, మురుగు కాలువల్లోనూ నీరు నిల్వ ఉండకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి మరియు వార్డు సభ్యులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లక్ష్మన్న, తర్నం సర్పంచ్ అల్లూరి నీలిమ శివారెడ్డి, ఉపసర్పంచ్ ఆడెపు రవి, పంచాయతీ సెక్రెటరీ దత్తహరి, కారోబార్ నందదెపు రాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు అంగన్వాడీ టీచర్ సుమలత, ఆశా వర్కర్ బూతు పుష్పలత, మల్టీ పర్పస్ వర్కర్లు జి. గంగయ్య, బి. బందన్న, బి.లస్మన్న, కె. అడేల్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగ పోటీలో సోనాల విద్యార్థినిల ఎంపిక



**సోనాల, జూలై 10 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ ఆధ్వర్యములో జిల్లా కేంద్రములో జరిగిన జిల్లా యోగాసన ఛాంపియన్ షిప్ పోటీలో సోనాల మండల కేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థినిలు ప్రాంజల్, జయ జిల్లా స్థాయిలో ఎంపిక అయ్యారు అని తరువాత జరిగబోయే నెక్స్ట్ లెవెల్ పోటీలో పాల్గొంటారు అని యోగ శిక్షకురాలు మునిగెల యోగిత తెలిపారు.పోటీలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు యోగ గురువు తిరుపతి రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో టీ వై ఎస్ ఎ జిల్లా అసోసియేషన్ డైరెక్టర్ చేతన్ టి వై ఎస్ ఎ టెక్నికల్ డైరెక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం హాజరే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి)**జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు వంద శాతానికి పెంచడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఖుర్షాపూర్ కాలనీలోని వెటర్నరీ ఆసుపత్రి భ వనంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కేటాయించిన త రగతి గదులను మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, డీ ఈఓ మాధవి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 15 ఏళ్లుగా మూతపడి ఉన్న 13 పాఠశాలలను తిరిగి ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ బడుల్లో మెరుగైన వస తుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందనీ, బడికి నూతన ఫర్నిచర్ను అందించడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం వడ్డిం చేందుకు వీలుగా త్వర లోనే ప్రత్యేక షెడ్డును నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ ప్రీ–ప్రైమరీ తరగ తులను సైతం ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పాఠశాల పునఃప్రారంభానికి కృషి చేసిన స్థానికులను, రిటైర్డ్ ఉద్యోగుల ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.అనంతరం వయోవృద్ధుల సమాఖ్య ఆ ధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు, ప్లేట్ల ను పంపిణీ చేశారు.అంత కుముందు పశువైద్య శాల ఆ వరణలో రూ.2 లక్షలతో ని ర్మించిన షెడ్డును కలెక్టర్ ప్రా రంభించారు. అనంతరం రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు తీసు కున్న పలువురికి కలెక్టర్ చేతుల మీదుగా కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ రోహిత్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి రామారావు రాథోడ్, ఏడీ గోపీకృష్ణ ఎం ఈ ఓ సోమయ్య, వయోవృద్ధుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు డా. దేవీదాస్ దేశ్పాండే, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకుడు డా. యు. రవికుమార్‌కు డాక్టరేట్ ప్రదానం



**మామడ, జూలై 11 (ప్రజా జ్యోతి )**గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భైంసాలో ఆంగ్లశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న యు. రవికుమార్ గారికి మహారాష్ట్రలోని స్వామి రామానంద తీర్థ మరాఠ్వాడా విశ్వవిద్యాలయం, నాందేడ్ వారు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. డా. యు. రవికుమార్ గారు "డిగ్రీ స్థాయి విద్యార్థుల ఆంగ్ల భాష అభ్యసనంలో వివిధ మాతృభాషల ప్రభావం -- ఒక తులనాత్మక పరిశోధన" అనే అంశంపై విస్తృత పరిశోధన చేసి డాక్టరేట్‌ను సాధించారు. ఈ పరిశోధనలో విద్యార్థుల మాతృభాష ఆంగ్ల భాషా అభ్యసనంపై చూపే ప్రభావాన్ని విశ్లేషిస్తూ, బోధనా విధానాల మెరుగుదలకు ఉపయుక్తమైన విలువైన సూచనలను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య, అధ్యాపక బృందం మరియు బోధనేతర సిబ్బంది డా. యు. రవికుమార్ గారిని ఘనంగా అభినందించారు. విద్యారంగంలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, కళాశాలకు మరియు విద్యార్థులకు మరింత సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. డా. యు. రవికుమార్ సాధించిన ఈ డాక్టరేట్ కళాశాలకు మరింత ప్రతిష్ఠను తీసుకువచ్చిందని, యువ అధ్యాపకులకు మరియు విద్యార్థులకు ఇది ఆదర్శప్రాయమైన విజయమని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు.

## ఆటకు వెళ్లి బావిలో పడి బాలుడి మృతి

**జన్నారం,జూలై10 (ప్రజాజ్యోతి)**ఆటకు వెళ్లి బావిలో పడి బాలుడు మృతి చెందిన ఘటన జన్నారం మండలంలో చోటుచేసుకుంది ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలం కామన్ పెల్లి గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాస్ కుమారుడు భూక్య సాయి విగ్నేష్(10) స్నేహితుడు తో కలిసి ఆడుకోవడానికి బయటకి వెళ్ళాడు. ఆడుకుంటూ సమీపంలో తేజావత్ శ్రీనివాస్‌కు చెందిన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయాడు. గ్రామస్తులు ఆ బాలుడిని బావి నీటిలో నుండి బయటకు తీసి చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి అక్కడినుండి లక్షెటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుక వెళుతుండగా మార్గ మధ్యంలో చనిపోయాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.



# ఎస్ ఐ ఆర్ పకడ్బందీగా పూర్తి చేయాలి

**ఫారాల డిజిట లైజేషన్ పూర్తి చేయించాలి**

**భారత ఎన్నికల సంఘం సీని యర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి)**ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) ల క్ష్యం పకడ్బందీగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సం ఘం సీనియర్ డిప్యూటీ ఎల క్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పై ఢిల్లీ నుంచి తెలంగాణ రాష్ట్ర సీ ఈ వో సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి ఐటిడిఏ పీఓ మంద మకరందు, సంబంధిత అధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపి ణీ 99.06 శాతం పూర్తి అయిందని, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ 21.94 శాతం పూర్తి అయిందని భారత ఎన్నికల సంఘం సీనియ ర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషన ర్‌కు రాష్ట్ర సీఈవో వివరించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం సీనియర్ డి ప్యూటీ ఎలక్షన్ కమిషనర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతి, ఫారాల పంపిణీ డిజిట లైజేషన్ పై భారత ఎన్నికల సంఘం ఆరా తీశారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌లో వేగం పెంచాలన్నారు. జిల్లాల కలెక్టర్లు బీఎల్ఓ లతో మాట్లాడి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. పనితీరులో వెనుకబడిన బీ ఎల్ ఓలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టా లని, వారికి సహాయకులను నియమించి.. ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. గడువు తేదీలోగా డిజిటలైజేష న్ పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఆదేశించారు.

**బీ ఎల్ ఓ లకు లక్ష్యం నిర్ణయించి ముందుకు వెళ్లాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మా ట్లాడు తూ, ఎస్ఐఆర్‌లో భాగంగా ప్రతి బూత్ లెవల్ అధి కారులకు ప్రతి రోజూ 100 ఎన్యూమరేషన్ ఫారాలు నింపేలా లక్ష్యంగా నిర్ణయించి ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారిగా, గ్రామాల్లో సైతం హెల్ప్ డెస్కలు ఏర్పాటు చేసి వార్డు ఆఫీసర్లు ఇతర అధికారులు, వాలంటీర్లను నియమించాలని ఆదేశించారు. ఈ శనివారం ఎన్యూమరేషన్ ఫారాల్లో ఓటర్ల వివరాలు పక్కాగా నింపాలని, ఆదివారం అన్ని ఫారాలు తీసుకుని డిజిట లైజేషన్ చేయాలని సూచించారు. ఫారాలు నింపడం, డిజిట లైజేషన్‌లో వెనుకబడి ఉన్న బీఎల్ఓలకు సహాయ కులను నియమించి ప్రక్రియ వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, జిల్లా రెవెన్యూ అధికారి స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్‌రావు డిప్యూటీ కలె క్టర్ వంశీ కృష్ణ, కలెక్టరేట్ పర్య వేక్షకులు నలంద ప్రియా, ఎంఆర్ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

# పిల్లలను ప్రతి రోజు బడికి పంపి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలి





**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి)** పిల్లలను ప్రతి రోజు బడికి పంపి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. శుక్రవారం తమలడుగు మండలం డోర్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్య, మౌలిక వసతులు ఎంతో కీలకమని, నూతన వివిజి రామ్ జీస్కీమ్ ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే పాఠశాలలో వసతులు మెరుగయ్యాయని, కాబట్టి తల్లిదండ్రులంతా బాధ్యతగా పిల్లలను ప్రతిరోజూ బడికి పంపించాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా త్వరలోనే అద నపు సిబ్బందిని ఏర్పాటు చే స్తామని హామీ ఇస్తూ విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతిరోజూ హోంవర్క్ ఇచ్చి పర్యవేక్షించాలని ప్రధా నోపాధ్యాయునికి సూచించారు. గతంలో వరద ముంపు ప్రాంతాల పరిశీలనకు వచ్చిన పుడు గ్రామస్థులు బడి సమ స్యలను తన దృష్టికి తెచ్చార ని, దానికి స్పందించి త్వరగతిన పనులు పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులను, సర్పంచ్, కాంట్రాక్టర్‌లను కలెక్టర్ అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి ఆయన మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, పంచాయతీ రాజ్ ఈఈ శివ రాం, ఏంఆర్ఓ రాజ్ మోహన్, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ పూజ, మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవీందర్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గర్జించిన ఆదివాసి గిరిజనులు





**లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి**

**దీని కోసం ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలి**

**ప్రొఫెసర్ హరగోపాల్**

**ఇందిరా పార్క్ వద్ద ఆదివాసి గిరిజనుల మహాధర్నా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి)** లంబాడీలను తక్షణమే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని దీనికోసం ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్, డిమాండ్ చేశారు. లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి గిరి జనులు మరోసారి గర్జించారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ సమావేశా నికి రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఆదివాసీల జీవితాలు మెరుగు పడక పోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీలు సాగుచేసుకుంటున్న 8 లక్షల ఎకరాల పోడు భూముల కు సంబంధించి అటవీ హక్కుల గుర్తింపు చట్టం బి2006 ప్రకారం హక్కుపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లంబాడీల ను ఎస్టీ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనేతరులు ఆక్రమించిన ఆదివాసీల భూములను తిరిగి వారికే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ హాజరై మాట్లాడుతూ ఆదివాసి హక్కులు, చట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఉందనివారు చ ట్టాలు అమలు చేయకపోవడం దారుణం అన్నారు. చట్టాలు అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరించడం వల్లనే ఏజెన్సీ లో వలసలు పెరిగాయని, భూములు అన్యాక్రాంతం అయ్యాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఆదివాసి హక్కుల్ని కాపాడుతూ, ఆదివాసి చట్టాలను పగడ్బందిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య హాజరై మాట్లాడుతూ 1/ 70 చట్టాన్ని సవరించాలని, ఏజెన్సీలో ఆదివాసీ సర్పంచ్‌లకు 100% రిజర్వేషన్లు కల్పిం చోద్దని, సుప్రీంకోర్టు లో గిరిజ నేతరులు వేసిన కేసును ప్రభు త్వం చొరవ తీసుకొని వెంటనే ఆ కేసును రద్దు చేయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతం లో 100% రిజర్వేషన్ తో ఆదివా సీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. జనగణనలో ఆదివాసీల కు ప్రత్యేక రిలీజియన్ కోడ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడి గుండాల భూ సమస్య ను పరిష్కరిం చాలని, మావల కొమురంభీం కాలనీ వాసులకు మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధా న కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఆగస్ట్ 9వ తేది ప్రపంచ ఆదివాసి దినోత్సవం వరకు ప్రభుత్వం స్పందించి లంబాడీ ల తొలగింపు అంశం పై కమీషన్ ఏ ర్పాటు చేయాలని, ఐటీడీఏల బలోపేతం చేయాలని, గత ఆరు సంవత్సరాలుగా ఐటిడి ఏ లలో పాలక మండలి సమావేశాలు జరగడం లేదని, ప్రభుత్వం ఇప్పటికై నా స్పందించి పాలక మండలి సమావేశాలు నిర్వహించాలని కోరా రు. ఏజెన్సీ ప్రాంతంలో ఇటీవల జారీ చేసిన అంగన్వాడీ టీ చర్ల నోటిఫికేషన్ లో రిజర్వేష న్ జనరల్ పద్ధతిలో ఇచ్చారని ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని, ప్రభుత్వం వెంటనే స్పందించి అట్టి నోటిఫికేషన్ రద్దు చేసి 100% రిజర్వేషన్ తో కొత్త గా నోటిఫికేషన్ ఇచ్చి ఆదివాసీలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావల కొమురం భీం కాలనీ వాసులకు మౌళిక వసతులు కల్పించాలని, ఏజెన్సీలో సాదాబైనామా పేరుతో గిరిజనేతరులకు భూ హక్కులు కల్పించడం కోసం తీసుకు వచ్చిన జీ వో నేం.76 రద్దు చే యాలని కోరారు. ఆగస్ట్ 9వ తేదీ లోపు ప్రభుత్వం స్పందిం చక పోతే రాష్ట్ర వ్యాప్తంగా శాంతి యుత పద్ధతిలో నిరస న కార్యక్రమాలు నిర్వహించాలని, కలెక్టరేట్‌లు, ఐటిడిఏల ముట్టడి చేయాలని దీనికితుడుం దెబ్బ కార్యకర్తలు, ఆదివాసి సమాజం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాసం రాజు జాతీయ ఉపాధ్యక్షులు తు డుం దెబ్బ ,పొదేం కృష్ణ ప్రసా ద్ జాతీయ ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ ,దనసరి రా మ్మూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ గంజి రాజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ,గుంపిడి వేంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ,అర్క శేషారావు రాష్ట్ర కార్యదర్శి తుడుం దెబ్బ,వెట్టి మనోజ్ రాష్ట్ర సంయుక్త కార్య దర్శి తుడుం దెబ్బ, వట్టం క న్నయ్య రాష్ట్ర కార్యదర్శి తు డుం దెబ్బ,గంట సత్యం రాష్ట్ర కార్యదర్శి తుడుం దెబ్బ,వట్టం జనార్ధన్ రాష్ట్ర కార్యదర్శితు దుందెబ్బ, పూనెం శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి తు డుందె బ్బ, కురింగ వెంకటేష్ రాష్ట్ర కా ర్యదర్శి తుడుందెబ్బ, కొ మురం లక్ష్మీకాంత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎంఎస్,గోడం రేణుక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏఎంఎస్,చర్ప లలిత రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏఎంఎస్,ఉయిక ఇందిర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఎంఎస్, సోయం లలిత రాష్ట్ర నాయ కురాలు, మెట్ల పాపయ్య ఆ ధార్ సొసైటీ జాతీయ అధ్యక్షు లు, గొంది వెంకట రమణ ఏ ఈడబ్ల్యుసిఎ జాతీయ అధ్య క్షులు, గెడం జనార్ధన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మడావి అ జయ్ ఏఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు, చింత సమ్మయ్య ఆది వాసి అడ్వకేట్స్ యూనియన్,లోకిని రాజు తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ,కూతాటి రవి కుమార్ తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సయ్యద్ ఇస్మాయిల్ టి ఆర్ ఎస్ నా యకులు, 400 మంది ఆదివాసీలు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయ వంతం విద్యారంగ సమస్యలు పరి ష్కారం చేయాలి వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్







**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ విజయ వంతం అయ్యింది శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎ స్ ఎఫ్ ఐ, ఆదివాసీ గిరిజన సంఘం,పిడిఎస్ యు, సంఘాల ఆధ్వర్యం లో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యింది. ప్రభుత్వ పాఠశాల బంద్ చేయిస్తున్న సందర్భంగా పోలీసులు విద్యార్థి సంఘాలను అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 27 వేల ప్రభు త్వ పాఠశాలలను 4 వేలకే కుదించాలనే ఆలోచనను విర మించుకోవాలని,విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని వెం టనే నియమించాలని, ప్రభు త్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందించాలని, మధ్యాహ్న భోజన పథకా నికి నిధులు పెంచి, అక్షయపాత్ర, ఇస్కాన్, మన్నా వంటి సంస్థలకు కాకుండా మహిళా సంఘాల ద్వారానే అమలు చే యాలి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకు రావాలని, పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, జి.ఓ. నెం. 7, 8, 9లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష సంఘాలు నిర్వహిస్తున్న బంద్ సందర్భంగా యజమాన్యాలు, ఉపాధ్యా యులు, స్వచ్ఛందంగా తరగ తులు రద్దు చేసి మద్దతు తె లపారని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఏవిఎస్ రాష్ట్ర అధ్యక్షు లు పూసం సచిన్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు ఇషాంత్, పి డిఎస్ యు జిల్లా కార్యదర్శి మడావి గణేష్, మాస్ లైన్ పి డిఎస్ యు సాయి, అశోక్, టి ఏజిఎస్ నాయకులు ఆత్రంకి ష్ణన్న, కొట్నాక్ సక్కుకుంర భీంరావు, పెందూర్ గోవింద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామన్న, పి వై ఎల్ మెస్రం మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ నిలిపివేత

### ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ కట్

**నేరడిగొండ జూలై 10( ప్రజాజ్యోతి )::** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్-స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా శనివారం (జులై 11న) మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు వివిధ లైన్ల మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనివల్ల వాంకిడి, కుప్టి, కేఎన్ఆర్ , వెంకటాపూర్ ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు ఈ రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండదని స్పష్టం చేశారు. విద్యుత్ లైన్ల పునరుద్ధరణ పనుల నిమిత్తం వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ చంద్రశేఖర్ కోరారు.



# విద్యా ప్రమాణాల పెంపునకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు, విద్యా ర్థుల నమోదు పెంచేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'పెర్ఫా ర్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్', ఇతర విద్యాశాఖ సంబంధిత అంశాలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులు, ఉపాధ్యాయుల వివరాలను 'యు-డైస్ ప్లస్' పోర్టల్‌లో నమోదు పక్కాగా జరగాలని స్పష్టం చేశారు. ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమో దును గత ఏడాది కంటే 10 శాతం పెంచాలని, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో అన్ని సీట్లను వందశాతం భర్తీ చేయాలని ఆదేశించారు. పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్ బుక్స్ అందించి, ఆ వివరాలను ఆన్ లైన్ చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు ఖాన్ అకాడమీ, ఇంగ్లీష్ ఓరియం టేషన్ ప్రోగ్రామ్‌లను సమర్థ వంతంగా అమలు చేయాలని సూచించారు. వీటితో పాటు దివ్యాంగ విద్యార్థుల కోసం ప్ర త్యేక టాయిలెట్ల నిర్మాణం, 'అపార్' (ఏపీ ఎఎఆర్) ఐడీల జనరేషన్, ఎంబీ పెండెన్సీ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఈ జిల్లా మేనేజర్ బండి రవి ఆధార్ నవీకరణ పై వివరిస్తూ, ఆధార్ లో ఏవైనా సమస్యలు ఉంటే నివృత్తి



కోసం సిటిజన్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1947ను సంప్రదించవచ్చన్నారు. పుట్టిన తేదీ, జెండర్ మార్పులకు జీవితకాలంలో ఒక్కసారే అవకాశం ఉండగా, పేరును రెండు సార్లు మార్చుకోవచ్చని, ఈ పరిమితి దాటితే హైదరాబాద్ రీజినల్ ఆఫీస్‌ను సంప్రదించాల్సి ఉంటుందని వివరించారు. వివరాల సవరణకు సరైన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, పుట్టిన తేదీ మార్పునకు బర్త్ సర్టిఫికెట్/పాస్పోర్ట్/ ఎ స్సెస్సి సర్టిఫికెట్, పేరులో అక్ష రాల తప్పులకు రెసిడెన్స్ సర్టి ఫికెట్ జత చేయాలన్నారు. ఇ క చిరునామా, మొబైల్ నెంబ ర్‌ను సిటిజన్స్ వారి ఇంటి వ ద్ద నుంచే స్వంతంగా యు ఎ ఐడిఏ ఆధార్ యాప్ ద్వారా అప్డేట్ చేసుకోవచ్చని వివ రిం చారు. ఈ సమావేశంలో స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఈఓ మాధవి, మె ప్మా పీడీ రాజు, సెక్టోరల్ అధికారులు రఘురమణ, తిరుపతి, అజయ్, ఎంఈఓలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, తదితరు లు పాల్గొన్నారు.

# సిరికొండలో ప్రగతి పండుగ



**రూ. 21 లక్షల అభివృద్ధి పను లకు భూమిపూజ**

**కాంగ్రెస్ హయాం లోనే గ్రామా ల వికాసం**

**హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గ జేందర్**



**సిరికొండ, జూలై 10, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు వికసిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం, గ్రామాల ప్రగ తే ధ్యేయంగా సిరికొండ మం డల కేంద్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు బోథ్ నియో జక వర్గం ఇంచార్జీ ఆడే గజేం దర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం రూ. 21 లక్షల వ్యయంతో చే పట్టనున్న పలు ముఖ్యఅభివృద్ధి పనులకు శంకుస్థాపన లు, భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, ప్రజల కష్టసుఖాలు తెలిసిన బోథ్ ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ప్రజానాయకుడు ఆడే గజేందర్ ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ కి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు ఘనస్వాగతం పలికారు. అభివృద్ధి పనులకు భూ మి పూజ చేసిన అనంతరం ఆయ న మాట్లాడుతూ సిరికొండలో రూ. 21 లక్షలతో ప్రా రంభించిన అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తామని అన్నారు. రూ. 10 లక్షలతో మహిళా సంఘాల కోసం అ ధునాతన వీఓ (వా) బిల్డింగ్ నిర్మాణం, రూ. 5 లక్షలతో బో యవాడ కమ్యూ నిటీహాల్ వద్ద సురక్షిత ప్రయాణం కోసం కల్వర్టు నిర్మాణం, రూ. 4 లక్ష లతో భీమన్న ఇంటి నుండి పోచమ్మ టెంపుల్ వరకు అంతర్గత సీసీ రోడ్డు,రూ. 2 లక్షల తో స్వామి ఇంటి నుండి సంటి శంకర్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం. చేపట్టనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్ర భుత్వ హయాంలో పెద్ద మండల కేంద్రాల తరహాలోనే సిరి కొండ మండల రూపురేఖలు మారు తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల వికా సానికి కట్టుబడి ఉందనడానికి ఈ నిధులే నిదర్శనమని పే ర్కొన్నారు. ప్రజానేత ఆడే గ జేందర్ నాయకత్వంలో ని యోజక వర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిరికొండ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, ఉప సర్పంచ్ తోకల రాజు, ఇచ్చో డ మార్కె ట్ కమిటీ చైర్మన్ స త్యవతి కోటేశ్, సిరికొండ మం డల అధ్యక్షులు కంచం లక్ష్మ న్, ఇచ్చోడ మండల కన్వీనర్ కళ్ళెం నారాయణ రెడ్డి, మైనా రిటీ చైర్మన్ ఎండీ రంజాన్, జిల్లా సెక్రటరీ షేక్ ఇమామ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి, మాజి జడ్పీటీ సీ కుంరం చంద్రకళ రఘ రా మ్, మాజి సర్పంచ్ పెందూర్ అనిల్, మాజి అధ్యక్షులు షేక్ ఇమామ్, సర్పంచ్ లు పవర్ ప్రవీణ్, యాదవరావు, పి ఎ సిఎస్ డై రక్టర్ గొర్ల రాజన్న, సిరిసంపదల అధ్యక్షులు గొ ర్బండ్ ప్రకాష్, ఆర్ జిపి ఆర్ ఎస్ అధ్యక్షులు సదానందం, నాయకులు సాజిత్, సంజీవ్, రషీద్, గెడం దత్తు,ఎల్లయ్య, ఫరూక్, మౌలానా గురు మూర్తి, సందీప్, సురేష్, తోకల న ర్సియ్య, గొర్ల మల్లేష్ బావులు, మహిళా సెల్ అధ్యక్షురాలు రాథోడ్ శ్రీలేఖ, వివో సంఘం అధ్యక్షురాలు రాధాబాయి, నర్సమ్మ, మంజుల, సంధ్య మహిళా మణులు పాల్గొ న్నారు.

## జిల్లాలో గణనీయంగా తగ్గిన రోడ్డు ప్రమాదాల మరణాలు

**"అరైవ్ ఆలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమం సత్ఫలితాలు**

**రాష్ట్రంలో ప్రమాదాల తగ్గింపు లో నాలుగో స్థానంలో ఆదిలా బాద్ జిల్లా**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, ( ప్రజా జ్యోతి)** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఆదిలాబాద్ జిల్లా పోలీసులు చేపట్టిన నిరంతర చర్యలు, విస్తృత అవగాహన కార్యక్రమాలు, కట్టుదిట్ట మైన ట్రాఫిక్ అమలు చర్యలు సత్ఫ లితాలను ఇస్తున్నాయని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ తెలిపారు. 2025 సంవ త్సరపు తొలి ఆరు నెలలతో పోల్చితే 2026 తొలి ఆరు నె లల్లో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాలు, గాయపడిన వారి సంఖ్య గణనీయంగా త గ్గినట్లు ఆయన వెల్లడించారు.

**గణాంకాల ప్రకారం :**

2025 (మొదటి ఆరు నెలలు) రోడ్డు ప్రమాదాలు 217, మర ణాలు 86, గాయపడిన వారు 260 మంది అని ఆయన వివరించారు. 2026 (మొదటి ఆరు నెలలు) రోడ్డు ప్రమాదా లు 209, మరణాలు 65, గా యపడిన వారు 216 అని ఆయన అన్నారు. గత సంవ త్సరంతో పోల్చితే రోడ్డు ప్ర మాద మరణాలు సుమారు 25 శాతం మేర తగ్గడం జిల్లా పోలీసు శాఖ చేపట్టిన సమిష్టి కృషికి నిదర్శనమని ఎస్పీ పే ర్కొన్నారు. ప్రమాదాల తీవ్రత ను తగ్గించి ప్రాణాలను కాపా డటమే పోలీసుల ప్రధాన ల క్ష్యమని అన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా రోడ్డు ప్రమాదాల తగ్గిం పులో సైబరాబాద్, సంగారెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లాల తర్వాత ఆదిలాబాద్ జిల్లా నాలుగో స్థానంలో నిలవడం జిల్లా పోలీసు శాఖకు గర్వ కా రణమని తెలిపారు. ఈ వి జయం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది, ఇతర శాఖలు, ప్రజ ల సహకారంతోనే సాధ్యమైం దన్నారు.జిల్లాలో "అరైవ్ ఆలైవ్" కార్యక్రమాన్ని నిరంతరం అమలు చేస్తూ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించా మని ఎస్పీ తెలిపారు. పాఠశా లలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, జాతీయ రహదారుల వెంట ప్రత్యేక అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడంతో పా టు రోడ్ సేఫ్టీ క్లబ్‌లు, ఖాకీ కి డ్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవ గాహన పెంపొందించామన్నా రు.అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు, అధిక వేగంపై నిఘా, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం పై ప్రత్యేక డ్రై వ్‌లు, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, బ్లాక్ స్పాట్ల పరిశీలన, జాతీయ రహ దారుల పై నిరంతర హైవే పెట్రోలింగ్, ట్రాఫిక్ అవగాహన సదస్సులు, విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాల నియం త్ర ణకు కృషి చేశామని తెలి పారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్ర మే కాదని, ప్రతి వాహన దారుడి సామాజిక బాధ్యత కూడా అని ఎస్పీ అన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను స్వచ్ఛందంగా పాటించడం వల్లనే ఈ ఫలితాలు సాధ్య మయ్యా యని కొనియాడారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అంకితభా వంతో పని చేసిన ట్రాఫిక్ విభాగం, లా అండ్ ఆర్డర్ పోలీ సు అధికారు లు, సిబ్బంది, ఇ తర శాఖల అధికారులు, స్వ చ్ఛంద సంస్థలు ప్రజలకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎ స్ ప్రత్యేక అభినంద నలు తెలిపారు.బాధ్యతాయుతంగా వాహనం నడపండి... ట్రాఫిక్ నియమాలు పాటించండి, సురక్షితంగా ఇంటికి చేరండి... ప్రతి ప్రాణం అమూల్యమే" అని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మహిళల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి బాధితులకు సత్వర న్యాయం చేయాలి








జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

భార్యాభర్తల వివాదాల పరిష్కారంలో సున్నితంగా వ్యవ హరించాలి

ఉమెన్ పోలీస్ స్టేషన్‌ను ఆక స్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి)** మహిళల సమస్యల పట్ల ప్ర త్యేక శ్రద్ధ వహిస్తూ బాధితుల కు త్వరితగతిన న్యాయం జ రిగేలా చర్యలు చేపట్టాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. శు క్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఉ మెన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కార విధానం, పోలీస్ స్టేషన్ నిర్వా హణ, పరిశుభ్రతను పరిశీలిం చి అధికారులకు పలు సూచ నలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి మహిళా ఫిర్యాదు దారితో గౌరవంగా, మర్యాద పూర్వకంగా వ్యవ హరించాలని, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని వెంటనే స్పందించి అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా భార్యా భర్తల మధ్య తలెత్తే కుటుంబ వివాదాల విషయంలో అత్యం త సున్నితంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం జరిగే లా కౌన్సెలింగ్, చట్టపరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని తెలిపారు. మహిళల రక్షణ, భద్రతకు ఉమెన్ పోలీస్ స్టేషన్ కీలకమని పేర్కొంటూ, ప్రతి ఫిర్యాదును ప్రాధా న్యతగా తీసుకుని బాధితుల్లో విశ్వాసం కల్పించే విధంగా పనిచేయా లని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎ ప్పటికప్పుడు నవీక రిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూ డాలని, కేసుల దర్యాప్తును నాణ్యత ప్రమాణాలతో వేగ వంతంగా పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టే షన్ ఇన్‌స్పెక్టర్ కె ఫణిదర్, ఏ ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా నాకాబంది

నేరాల నియంత్రణకు వాహన తనిఖీలు

మహారాష్ట్ర సరిహద్దులు, పట్టణాల్లో ప్రత్యేక నిఘా

డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు

అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రల తనిఖీలు

20 పోలీస్ స్టేషన్లో పరిధిలో నాకాబంది

ప్రత్యేకంగా 25 చెక్పోస్టుల ఏర్పాటు





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి)** జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యక లాపాలు, అక్రమ రవాణాల ను అరికట్టేందుకు జిల్లా పోలీ సుయంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లావ్యాప్తంగా నాకాబంది నిర్వహించారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, ప ట్టణాల్లో చెక్‌పోస్టులు ఏర్పా టు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డ్రంక్ అం డ్ డ్రైవ్ చేస్తూ, నంబర్ ప్లేట్ లేకుండా, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వయంగా ఆదిలాబాద్ పట్ట ణంలోని బస్టాండ్ వద్ద అంబే ద్కర్ చౌక్ వద్ద గల చెక్‌పోస్టు లను పరిశీలించారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అనుమానా స్పద వాహనాలపై ప్రత్యేక ని ఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబా ద్ డిఎస్పి జీవన్ రెడ్డి,టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

## డోర్లి పాఠశాల నూతన భవనం ప్రారంభం

కలెక్టర్ రాజర్షి షాతో కలిసి పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ శ్రీ కాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10,( ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం డోర్లి గ్రామ పాఠశాల గదులు కూలిపోయే స్థితి లో ఉన్నాయని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా సరిగ్గా ఆరు నెలల క్రితం పాఠశాలను స్వయం గా సందర్శించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే స్పందించిన ఆయన నూతన భవన నిర్మాణానికి రూ. 15 లక్షలు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 10 లక్షల నిధులను మంజూరు చేశారు. ప్రస్తుతం ఆనిర్మాణ పనులు పూర్తి కావడంతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని కాంపౌండ్ వాల్‌ను జిల్లా కలెక్టర్ రా జర్షి షా గ్రామస్తులతో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభో త్సవ కార్యక్రమంలో ఆదిలా బాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాం త్ రెడ్డి జిల్లా కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశా లల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నా మని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు నెలల్లోనే పనులు పూర్తి చేయించిన అధికారులకు, నా యకులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో విద్యాశాఖ అధికారి (డిఇఓ) డి.మాధవి పం చాయతీరాజ్ ఈఈ శివరాం రాథోడ్, గ్రామ సర్పంచ్ పూజా రవి, మాజీ జెడ్పీటీసీలు గోక గణేష్ రెడ్డి, బొల్లారపు బాబన్న ఎమ్మార్వో రాజమోహన్, ఎంపీడీవో శంకర్, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఏవో ప్రమోద్ రెడ్డి, ఏపీఎం మేఘన, ఏపీవో చంద్రశేఖర్, ఎంఈవో వెంకట్రా వుతో పాటు స్థానిక నాయకులు, భరంపూర్ మండల కాంగ్రె స్ అధ్యక్షులు ప్రతాప్, గ్రామస్తులు ఈ. ప్రకాష్ రావు, ఎన్. పద్మాకర్ రెడ్డి, వెంకన్న యాదవ్, ఎస్కె అలీమ్, నర్సింగ్, రామయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు రూ.1.82 లక్షల ఆర్థిక సాయం అందజేత





**ఆసిఫాబాద్ జూలై 10 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాం నాయక్ శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధి దారులకు అందజేశారు. వాంకిడి గ్రామానికి చెందిన రుక్మాబాయి, అజయ్, రెబ్బెన కు చెందిన ఎస్. లక్ష్మి అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు శ్యాం నాయక్‌ను ఆశ్రయించారు. వారి పరిస్థితిని పరిశీలించిన ఆయన, వైద్య బిల్లులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు చేయగా, మొత్తం రూ.1,82,500 విలువైన ఆర్థిక సహాయం మంజూ రైంది. ఈ సందర్భంగా శ్యాం నాయక్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అవసరమైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మంగ, వైస్ చైర్మన్ రవీందర్, డైరెక్టర్ విశ్వనాథ్,కౌన్సిలర్ వినోద్ నిజాం, మారుతి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల లో విద్యాసంస్థల బంద్ విజయవంతం..

**కార్పొరేట్ విద్యాసంస్థలను బ్యాన్ చేసే వరకు ఉద్యమం కొనసాగుతుంది**

**నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్**




**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ తెలిపారు. బంద్‌కు సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి అధిక ఫీజులతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించిన ఆయన, అలాంటి సంస్థలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని కార్పొరేట్ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన ఈ బంద్‌కు రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన లభించిందని విద్యార్థి సంఘాల ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.10,500 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్పొరేట్ ఫీజుల నియంత్రణ, జీ.ఓ. 7, 8, 9ల రద్దు, విద్యార్థి సంఘాల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మంచిర్యాల జిల్లాలో కూడా బంద్‌కు విశేష స్పందన లభించిందని, అయితే కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు బంద్‌కు సహకరించలేదనే అంశం జిల్లాలో చర్చనీయాంశంగా మారిందని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. బంద్‌కు సహకరించని విద్యాసంస్థలపై భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు కె. కార్తీక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దాగం శ్రీకాంత్, జిల్లా కో-కన్వీనర్ విష్ణు ప్రసాద్, పట్టణ నాయకుడు నాన్నయ్య, ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనికుంట్ల సన్నీ గౌడ్, జిల్లా అధ్యక్షుడు జతిన్, ఉపాధ్యక్షుడు కుతుబ్, ఎన్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ జాబు ఆశిష్ కుమార్‌తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాల కమిటీ (పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్‌బీ, ఏఐఎఫ్‌డీఎస్, ఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించబడింది. ప్రభుత్వం విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# 26 క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ (పిడిఎస్) బియ్యం స్వాధీనం

**వ్యవస్థీకృతంగా ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని మహా రాష్ట్రకు తరలిస్తున్న ముఠా గుట్టురట్టు**

**8 మంది నిందితులపై కేసు నమోదు 7 మంది అరెస్ట్, ఒకరు పరారీ**

**ముగ్గురురేషన్ నిర్వాహకులు, సహా ముఠా సభ్యుల అరెస్ట్**

**6 మొబైల్ ఫోన్లు, ఒక స్కూటీ స్వాధీనం**

**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10,( ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ రా యితీ (రాణా) బియ్యాన్ని అక్ర మంగా సేకరించి మహారాష్ట్ర కు తరలిస్తూ బ్రాండెడ్ రైస్ పే రుతో విక్రయించి అక్రమ లా భాలు పొందుతున్న వ్యవస్థీకృ త ముఠాను ఆదిలాబాద్ రూ రల్ పోలీసులు ఛేదించినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవ న్ రెడ్డి తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఆదిలాబాద్ రూ రల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జందాపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుం డగా, స్కూటీపై రెండు బస్తా ల్లో ప్రభుత్వ రాయితీ బియ్యా న్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తు లు పోలీసులను గమనించి తప్పించుకునే ప్రయత్నం చే యగా వారిని అదుపులోకి తీ సుకున్నారు. విచారణలో వా రు షేక్ అఫ్సర్ ఎం.డి. రిజ్వా న్ గా గుర్తించారు. వారిద్దరిని లోతుగా విచారించగా ఆది లాబాద్ పట్టణంలోని ఖిల్లా ప్రాంతంలో అద్దె ఇంటిలో పెద్ద ఎత్తున పిడిఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు వెల్లడించా రు. వెంటనే పోలీసులు అక్క డికి చేరుకుని తనిఖీలు నిర్వ హించగా, 50 ప్లాస్టిక్ సంచు ల్లో సుమారు 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. అలాగే నింది తులు తరలిస్తున్న బియ్యంతో కలిపి మొత్తం 26 క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో, నిందితులు షేక్ అఫ్తాబ్ ఏ అరబాజ్ ఏఅబ్బాస్, అబ్దుల్ సత్తార్‌తో కలిసి గత కొంతకాలంగా ఆదిలాబాద్ పట్టణంలోని రేషన్ డీలర్ల నుండి తక్కువ ధరకు ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని కొను గోలు చేసి ఖిల్లా ప్రాంతంలోని అద్దె గదిలో నిల్వ చేసి, అనంతరం మహారాష్ట్రకు చెందిన ఫరాన్ కు తరలించి బ్రాండెడ్ రైస్ పేరుతో విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు అంగీకరించారు. ఈ వ్యవహారంలో ఆదిలాబాద్ పట్టణం లోని ముగ్గురు రేషన్ షాపు నిర్వాహకులు కూడా ముఠా కు సహకరిస్తున్నట్లు విచార ణలో తేలింది. షాప్ నెం.15 నిర్వాహకుడు కొమ్ము రాము, షాప్ నెం.18కు చెందిన అబ్దు ల్ రహీమ్, షాపు నెం.07 తో సంబంధం ఉన్న రాచేకర్ విలా స్ ప్రభుత్వ రాయితీ బియ్యా న్ని అక్రమంగా విక్రయించి ము ఠాకు సరఫరా చేస్తున్నట్లు పో లీసులు గుర్తించారు. ఈ కేసు లో మొత్తం 8 మంది నిందితు లపై కేసు నమోదు చేయగా, 7 మందిని అరెస్ట్ చేసి, మహా రాష్ట్రకు చెందిన ఫరాన్ పరా రీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 26 క్విం టాళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యం, ఒక స్కూటీ, 6 మొబై ల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గతంలో సైతం పలువురు అక్రమ రాయితీ బియ్యం తరలించే కేసులను నిందితులుగా ఉన్నట్లు తెలిపారు.

**అరెస్టు చేసిన నిందితుల వివరాలు:**

1. షేక్ అఫ్సర్(27) షేక్ మహమ్మద్, నివాసం ఖిల్లా, ఆదిలాబాద్ పట్టణం.
2. ఎం.డి. రిజ్వాన్(22) అబ్దుల్ గఫ్ఫర్, నివాసం ఖిల్లా, ఆదిలాబాద్ పట్టణం.
3. షేక్ అఫ్తాబ్ ఏ అరబాజ్ ఏ అబ్బాస్ (24), షేక్ జబ్బార్, నివాసం వడ్డర్ కాలనీ, ఆదిలాబాద్.
4. అబ్దుల్ సత్తార్ ఏ షేక్ సత్తార్(37) అబ్దుల్ ఖదీర్ షేక్, నివాసం చిలుకూరి లక్ష్మీనగర్, ఆదిలాబాద్.
5. ఫరాన్, మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన వ్యక్తి (పరారీలో ఉన్నాడు).

. రాచేకర్ విలాస్(39) రాచేకర్ శంకర్, ఫెయిర్ ప్రైస్ షాప్ నెం.07 సంబంధించిన రేషన్ డీలర్, నివాసం తాటిగూడ, ఆదిలాబాద్.

7. కొమ్ము రాము(40) పోశెట్టి, ఫెయిర్ ప్రైస్ షాప్ నెం.15 రేషన్ డీలర్, నివాసం శాంతినగర్, ఆదిలాబాద్.
8. అబ్దుల్ రహీమ్ (44) అబ్దుల్ అజీజ్, ఫెయిర్ ప్రైస్ షాప్ నెం.18 రేషన్ డీలర్, నివాసం ఖానాపూర్, ఆదిలాబాద్.

వీరందని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేస్తున్నట్లు, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చర్యలు తీసుకో పడతాయని తెలిపారు. ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించిన, కొనుగోలు చేసిన, విక్రయించిన, నిలువ ఉంచిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న రాయితీ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ ఉంచడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం, బ్రాండెడ్ రైస్ పేరుతో విక్రయించడం వంటి చర్యలపై జిల్లా పోలీసుల ప్ర త్యేక నిఘా కొనసాగు తోంద ని, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చట్ట పరమైన చర్యలు తీసుకుం టామని డీఎస్పీ హెచ్చరించా రు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన ఆది లాబాద్ రూరల్ ఎస్సై వి. వి ష్ణు వర్ధన్తో పాటు పోలీసు సి బ్బందిని డీఎస్పీ అభినందిం చారు.

## ప్రమాదాల నివారణకు ఎక్స్‌రోడ్డు వద్ద హెచ్చరిక బోర్డు




**జైపూర్ జూలై 10 ప్రజా జ్యోతి** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జైపూర్ పోలీసులు మరో కీలక చర్య చేపట్టారు. జైపూర్ మండలంలోని ఇందారం ఎక్స్‌రోడ్డు వద్ద ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి వాహనదారులు, వ్యాపారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రధాన రహదారిపై వాహనాలను నిలిపివేయడం రోడ్డు పక్కనే టిఫిన్ బండ్లు ఇతర వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటా యని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఇందారం ఎక్స్‌రోడ్డు వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పా టు చేసినట్లు చెప్పారు. ప్రధాన రహదా రిపై టిఫిన్ బండ్లు, ఇతర వ్యాపారాలు నిర్వ హించ కుండా సహకరించాలని వాహనదారులు రోడ్లపై వాహనాలను నిలిపివేయ కుండా ట్రాఫిక్ నిబంధ నలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసు శాఖ ప్రధాన ధ్యేయమని పేర్కొన్న ఆయన నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆకాడి పండుగ సందర్భంగా పోచమ్మ ఆలయంలో పారిశుద్ధ పనుల పరిశీలన

**కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బందితో కలిసి పనులు తనిఖీ చేసిన జనకాపూర్ ప్రజా ప్రతినిధులు**





**ఆసిఫాబాద్ జులై 10 ప్రజా జ్యోతి** ఆకాడి పండుగను పురస్కరించు కొని జనకాపూర్ గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద జరుగుతున్న పారిశుద్ధ పనులను స్థానిక ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. జనకాపూర్ కౌన్సిలర్ జాడి వినోద్, కాంగ్రెస్ నాయకుడు కొండు సాయి మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆలయ ప్రాంగణాన్ని సందర్శించారు. ఆలయ పరిసరాల్లో పెరిగిన గడ్డి, చెత్తను తొలగించే పనులను, భవనంపై పేరుకున్న పాచిని శుభ్రం చేసే పనులను క్షుణ్ణంగా పరిశీలించారు.పండుగకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ప్రాంగణం పూర్తిగా శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఆలయం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.భక్తులు ప్రశాంతంగా పూజలు చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, తాగునీరు, వెలుతురు వంటి కనీస వసతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రెబ్బెనలో విద్యాసంస్థల బంద్

**స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి: డివైఎఫ్ఐ**



**ఆసిఫాబాద్ జులై 10 ప్రజా జ్యోతి** వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ రెబ్బెన మండలంలో సంపూర్ణంగా జరిగింది. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు తిరిగి చెల్లింపు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు విడుదల కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెచ్చి డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యను వ్యాపారంగా మార్చేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించారు.రాష్ట్రంలో 27 వేల పాఠశాలలను 4 వేలకు కుదించే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ నిర్ణయం వల్ల గిరిజన, పేద విద్యార్థులు చదువుకు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, అందులో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 10 వేలకు పైగా పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు విడుదల చేయడంతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు డోంగ్రే గజానంద్, చల్లూరి కృష్ణ పాల్గొన్నారు

# సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలి

**అనిశెట్టి నాగేశ్వరరావు**




**మంచిర్యాల, 10, జులై ( ప్రజాజ్యోతి):** సింగరేణి కార్పొరేట్ కార్యాలయం ముందు సీఎంఓఏఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఎస్సీసీఎల్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ నాయకులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అనిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ, సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తక్షణమే చర్చల ద్వారా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అధికారుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, సానుకూల దృక్పథంతో స్పందించి త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు.ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించిన వారిలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.వి. రావు, ప్రధాన కార్యదర్శి నల్లపూరి రమేష్, జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్) వెంకటాచారి, బ్రాంచ్ అడ్వైజర్ ఎడవల్లి యాదగిరి, ఉమాశంకర్ (ఎస్ఓఎం), లింగమూర్తి (ఎలక్షన్ మేనేజర్), విజయ్ చంద్ర్ (సర్వే అధికారి) తదితరులు పాల్గొని అధికారుల ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**జైపూర్ జూలై 10 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని శెట్టిపల్లి బెజ్జాల కుందారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాల ప్రజలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యటనలో భాగంగా శెట్టిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అన్నం వెంకన్న ఇటీవల షుగర్ వ్యాధి కారణంగా కాలుకు శస్త్రచికిత్స చేయించుకుని చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయనను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చల్ల విశ్వంబర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మంతెన లక్ష్మణ్, వేముల రవీందర్ గౌడ్, జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల రవి గౌడ్, నాయకులు పండగా రాజన్న, అంబల్ల రవి, అరిగల శ్రీనివాస్ గౌడ్, వేముల సతీష్ గౌడ్, ఎడ్ల అశోక్, మేరదిగొండ రాంబాబు, కాజీపేట తిరుపతి, సోషల్ మీడియా ఇన్‌చార్జి కాసిపేట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి మంత్రి పర్యటనకు భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ సమీక్ష

**మాణిక్‌గూడ, ధనోరా, కోమటిగూడ గ్రామాల్లో పరిశీలన**

**పటిష్ట బందోబస్తు అమలు చేయాలని అధికారులకు ఆదేశం**



**ఆసిఫాబాద్ జులై 10 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ నితికా పంత్ శుక్రవారం పర్యటన ఏర్పాట్లు, భద్రతా చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్పీ ముందుగా ఆసిఫాబాద్ మండలంలోని మాణిక్‌గూడ, కెరమెరి మండలంలోని ధనోరా, వాంకిడి మండలంలోని కోమటిగూడ గ్రామాలకు వెళ్లారు. అక్కడ సభా ప్రాంగణాలు, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా చూశారు.ఈ సందర్భంగా మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తుతో భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ పరిశీలనలో ఆసిఫాబాద్ ఉప పోలీస్ సంచాలకులు అశోక్, ప్రత్యేక విభాగ పరిశీలకులు సతీష్, ఆసిఫాబాద్ పరిశీలకులు బాలాజీ వరప్రసాద్, వాంకిడి వృత్త పరిశీలకులు వేణుగోపాల్, ఉప పరిశీలకులు సుధాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గనుల్లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం

**మందమర్రిలో, బెల్లంపల్లి--మందమర్రి ఏరియాల 24వ త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశం.**



**మందమర్రి, జూలై 10(ప్రజాజ్యోతి ):** సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల 24వ వార్షిక త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశం శుక్రవారం మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కె. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై డీజీఎంఎస్ అధికారులతో కలిసి మొక్కలు నాటి, జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.సమావేశంలో గని ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం సింగరేణి, డీజీఎంఎస్ గీతాల ప్రదర్శనతో పాటు ఉద్యోగులందరితో భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డీజీఎంఎస్ (మైనింగ్) సాగేష్ కుమార్ మాట్లాడుతూ భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రమాదాలను పూర్తిగా నివారించే లక్ష్యంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కీలక పనుల్లో అనుభవజ్ఞులైన ఉద్యోగులను మాత్రమే నియమించాలని చెప్పారు.కార్మికుల ఆరోగ్య పరిరక్షణపై కూడా యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంస్థలో భద్రతా చర్యల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను విజయవంతంగా సాధిస్తున్నారని అభినందించారు.కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సాయిబాబు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగులకు నిరంతరం భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గనిలో పనిచేసే ఉద్యోగికి సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్‌పై పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల ప్రతినిధులు గనుల్లో కార్మికుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు అధునాతన యంత్రాలు, నూతన సాంకేతికతను విస్తృతంగా వినియోగించాలని కోరారు.దీనిపై సింగరేణి అధికారులు సానుకూలంగా స్పందిస్తూ కార్మిక సంఘాల సూచనలను పరిశీలించి అమలు దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీడీఎంఎస్ (మైనింగ్) దీపక్ కుమార్ ప్రభాకర్, డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి, మందమర్రి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ, బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం. శ్రీ రమేష్, బెల్లంపల్లి రీజియన్ జీఎం సేఫ్టీ రఘుకుమార్, జీఎం (రెస్క్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు సలేంద్ర సత్యనారాయణ, ఎస్. తిరుపతి, సీఎంఓఏఐ ప్రతినిధులు, ఏరియా ఏజెంట్లు, గని మేనేజర్లు, సేఫ్టీ అధికారులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత పథకాలకు కోర్టు బ్రేక్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'కల్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలు ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాయి. నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకాల చట్టబద్ధతపై తెలంగాణ హైకోర్టు తీవ్ర సందేహాలను, అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అసెంబ్లీ ఆమోదం లేకుండా, కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా వందల, వేల కోట్ల ప్రజాధనాన్ని ఏ విధంగా పంపిణీ చేస్తారని న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ నిలదీశారు. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేశారు.న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ ఆధారంగా ఈ విచారణ సాగింది. చట్టసభ ఆమోదం లేకుండా కేవలం 8 జీవోల ఆధారంగా ప్రజాధనాన్ని ఉచిత పథకాలకు మళ్లించడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246ల ఉల్లంఘన కిందికే వస్తుందని వాదించారు. చట్టపరమైన నిబంధనలు, శాసనసభ పర్యవేక్షణ లేకుండా ఇంత పెద్ద ఎత్తున నిధులను కేటాయించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ, ఈ పథకాలకు సంబంధించిన జీవోలను రద్దు చేయాలని కోరారు.ఈ పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ ప్రాధాన్యతలపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఒకవైపు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతోందని, నిధుల సమీకరణ కోసం ప్రభుత్వ భూములను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కోర్టు గుర్తు చేసింది. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సకాలంలో అందడం లేదని, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణకు సంబంధించిన పరిహారాలు భారీగా పెండింగ్‌లో ఉన్నాయని న్యాయస్థానం ఎత్తిచూపింది.రాష్ట్రం అప్పుల్లో ఉండి, కనీస చెల్లింపులు చేయలేని పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఎవరు అడిగారు?" అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు, మిగులు బడ్జెట్ ఉంటే సంక్షేమ పథకాలు లేదా ఉచితాలు ఇవ్వడంలో తప్పు లేదని, కానీ ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో చెల్లింపుల విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రాధాన్యత ఉండాలని కోర్టు హితవు పలికింది. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 13,484 కోట్లు ఖర్చు చేసినట్లు పిటిషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు.

## ప్రభుత్వ కళాశాలలో వనమహోత్సవం.

**జయశంకర్ భూపాలపల్లి.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. రమేష్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కళాశాల ప్రిన్సిపల్ నరసయ్య ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు ప్రముఖ పాత్ర వహిస్తాయి విద్యార్థులు ప్రతి ఒక్కరూ మీ ఇంటిలో మొక్కలు నాటించాలి వాటిని పరిరక్షించాలి మన తోటి వారితో కూడా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని బాధ్యతలు తీసుకోవాలి మొక్కలు అనేవి మానవ జీవితంలో ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయి సమాజంలో అభివృద్ధి పేరు మీద మొక్కలను అడవులను నరికి వేయడం జరుగుతుంది ఒక మొక్కను తీసేసినప్పుడు పది మొక్కలు నాటాలి పరిరక్షించాలి వాటిని పెంచాలి అని నినాదాన్ని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని సమాజంలోని ప్రజలకు సూచించాలి అని మొక్కలనేవి ప్రపంచ ఊపిరితిత్తులుగా పరిగణించబడతాయి అవి వాతావరణం లో కార్బన్డయాక్సైడ్ స్వీకరించి ఆక్సిజన్ విడుదల చేసి పర్యావరణంలో వర్షాలు కురవడానికి వాతావరణం సమతుల్యత ఉంచడానికి మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయి అని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసయ్య ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రసాద్. అబ్దుల్ గని. సమ్మయ్య .సదాశివ్ . సదానందం . సంధ్య . శ్వేత రమాదేవి . కర్ణ ప్రకాష్ . మహేష్ శ్రీనివాస్ . సనత్ కుమార్ . సునీల్. ఔూ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వెదురు మొక్కల పెంపకంపై అవగాహన.

**జయశంకర్ భూపాలపల్లి.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో వెదురు మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఐకేపీ ఏపీఎం రాజన్న, సీసీ శశికాంత్ మాట్లాడుతూ.. రైతులు 15 గుంటల భూమిలో సుమారు 60 వెదురు మొక్కలను నాటి మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. వెదురు మొక్కలు మూడు సంవత్సరాల్లో కోతకు సిద్ధమవుతాయని, ప్రతి సంవత్సరం నిర్వహణ ఖర్చుగా 15 గుంటలకు రూ.15,000 చొప్పున అందించనున్నట్లు వివరించారు.

## కుమురం భీం ప్రాజెక్టును పరిశీలించిన మాజీ నేతలు

వర్షాల నేపథ్యంలో మరమ్మతులపై అధికారులతో చర్చ

మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్న కె.విశ్వప్రసాద్ రావు



**ఆసిఫాబాద్ జులై 10 ప్రజా జ్యోతి :** వర్షాకాలం నేపథ్యంలో ఆసిఫాబాద్ మండలం ఆడ గ్రామం వద్ద ఉన్న శ్రీ కుమురం భీం ప్రాజెక్టును మాజీ డీసీసీ అధ్యక్షులు కె.విశ్వప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ప్రాజెక్టు ఆనకట్ట, గేట్లు, కాలువల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాల కారణంగా ప్రాజెక్టుకు జరిగే నష్టం, చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చరవాణిలో మాట్లాడారు.ఈ సందర్భంగా కె.విశ్వ ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రాజెక్టు మరమ్మతుల అంశాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వ్యవసాయానికి నీరు అందించే ఈ ప్రాజెక్టును సకాలంలో బాగుచేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్, ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు ఎండీ జమీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎంటీవో కార్యాలయంపై పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ






**మంచిర్యాల, 10,జూలై ( ప్రజా జ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని ఎంటీవో (మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్) కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలను పరిశీలించిన ఆయన పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. కార్యాలయ ఆవరణ, పోలీసు వాహనాల పార్కింగ్ ప్రాంతం, సిబ్బంది విశ్రాంతి బ్యారక్‌లను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే విధుల్లో ఉన్న సిబ్బంది క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు, ప్రభుత్వ వాహనాల నిర్వహణ, సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యాలయ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని, పరిశుభ్రమైన వాతావరణం సేవల నాణ్యతను మరింత మెరుగుపరుస్తుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.